సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

చేర్యాల, సెప్టెంబర్ 18 : సీఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు బుధవారం పట్టణంలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ అంకుగారి స్వరూపారాణి శ్రీధర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి అందజేశారు. అక్కెనపల్లి సుధాకర్‌రెడ్డికి రూ. 44, 500, ఆడెపు శ్రావణ్ కుమార్‌కు రూ.6 వేల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మంచాల కొండయ్య పాల్గొన్నారు.

చేర్యాలలో చెక్కులను అందజేస్తున్న మున్సిపల్ చైర్పర్సన్ స్వరూపారాణి

పట్టణాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

చేర్యాల, సెప్టెంబర్ 18 : పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంతో పాటు ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు మున్సిపల్ పాలకవర్గం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నదని మున్సిపల్ చైర్పర్సన్ అంకుగారి స్వరూపారాణిశ్రీధర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం చైర్పర్సన్ స్వరూపరాణి అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వైకుంఠ రథానికి ప్రజల అవసరాల మేరకు డోజర్ బ్లేడ్ ఏర్పాటు చేయడం, 12 వార్డుల్లో సేకరించిన తడి, పొడి చెత్తను వేరు చేసే పనులను సిద్దిపేటకు చెందిన బాసిల్ ఏజెన్సీకి అప్పగించాలని నిర్ణయించారు. పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన మాంసాన్ని అందించేందుకు వధశాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కమిషన్ నాగేందర్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, మేనేజర్ ప్రభాకర్, అసిస్టెంట్ కృష్ణ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

కొమురవెల్లి, సెప్టెంబర్ 18 : కొమురవెల్లి మండలంలోని గురువన్నపేటకు చెందిన పలువురు అనారోగ్యంతో దవఖానలో చికిత్స పొందారు. బాధితులకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం బీఆర్ఎస్ ఎండీ అర్షద్ అలీ కుటుంబ సభ్యులకు అందజేశారు.

‘వేద ఘోష’తో మార్మోగిన చేర్యాల

సద్గురు సదనంలో కొనసాగుతున్న చతుర్విద పరీక్షలు

చేర్యాల, సెప్టెంబర్ 18 : తెలంగాణ వైదిక విద్యాసాధికారికత-స్వాభిమానముల సాధనే లక్ష్యంగా పట్టణంలోని శృంగేరి నగర్‌లో గల సద్గురు సదనం (ఆది శంకర మందిరం)లో రెండు రోజులుగా తెలంగాణ వేద శాస్త్ర ప్రవర్ధక సభా చతుర్వేద సదస్సు విజయవంతంగా కొనసాగుతున్నది. మూడు రోజుల పాటు కొనసాగే సదస్సులో నిత్యం ప్రత్యేక పూజలు, విద్వత్ పరీక్ష సభలు జరుగుతున్నాయి. దక్షిణామ్నాయ శారదా శ్రీ శృంగేరి జగద్గురువుల అనుగ్రహ ఆశీస్సులతో నిర్వహిస్తున్న తెలంగాణ వేద శాస్త్ర ప్రవర్ధక సభ, వేద శాస్త్ర, స్వార్థ పరీక్షల్లో గురప్రార్థన దేవతార్చనలతో సభ ప్రారంభమై లక్ష్మీగణపతి హోమం, గాయత్రి హోమం, రుద్రహోమం, వేద ఘోష తర్వాత చతుర్వేద పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు వ్యాసోజ్జుల రాధాకృష్ణ శర్మ, కోశాధికారి రాచర్ల రవిచంద్రశర్మ, కార్యదర్శి చేబీఎం రాఘవశర్మ, సభ్యులు నాగరాజు శర్మ, మేధావిశర్మ, సంపత్‌శర్మ, అగస్త్యశర్మ, శ్యామ్ సుందర్‌శర్మ, దేశపతి లిలితామతిశర్మ, మరుమాముల రామశర్మ, చేర్యాల మండల పురోహితులు బ్రాహ్మణ సంఘం సభ్యులు, వైదిక ధర్మ పరిరక్షకులు పాల్గొన్నారు.

రెండో రోజూ ప్రత్యేక పూజలు, పరీక్షలు

‘మల్లన్న’కు వెండి వస్తువులు విరాళం

చేర్యాల, సెప్టెంబర్ 18 : కొమురవెల్లి మల్లికార్జున స్వామి వారికి వరంగల్ నగరానికి చెందిన కొండి లతాశ్రీధర్ దంపతులు రూ. 85 వేల విలువైన వెండి వస్తువులను బుధవారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా కొండి దంపతులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామి వారి ఆలయంలో ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్ సమక్షంలో ఆలయ పర్యవేక్షకుడు శ్రీరాములుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధానార్చకుడు మహాదేవుని మల్లికార్జున్ మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి స్వామి వారి ఆలయ అభివృద్ధికి ప్రారంభించిన కాటేజీల నిర్మాణానికి సహకరించాలని కోరారు.

మల్లన్నకు విరాళం అందజేస్తున్న కొండి లతాశ్రీధర్ దంపతులు

బాధ్యతలు స్వీకరించిన శకుంతల

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్ 18 : మద్దూరు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా కె. శకుంతల బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షల్లో ఉత్తమ మార్కులు సాధించుందుకు ప్రణాళికబద్ధంగా విద్యార్థులకు విద్యాబోధన చేయనున్నట్లు తెలిపారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

మద్దూరు(ధూళిమిట్ట),సెప్టెంబర్ 18 : మద్దూరు మండలంలోని రేబర్తిలో ఓపెన్ స్కూల్ ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఓపెన్ స్కూల్ కో-ఆర్డినేటర్ వరద రాజు అన్నారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఓపెన్ స్కూల్ ప్రచార పోస్టర్‌ను ఉపాధ్యాయులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2024-25వ సంవత్సరానికి అర్హులైన వారి నుంచి ఈ నెల 30వ తేదీలోపు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. 14 ఏండ్ల వయస్సుకు పైగా ఉండి మధ్యలో బడి మానేసిన వారు చదవుపై ఆసక్తి కల్గి చదువుకు దూరమై గృహిణులు, ప్రమోషన్లు పొందాలనుకునే వాళ్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బస్సు ప్రమాదంపై దర్యాప్తు జరిపించాలి

సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

హుస్నాబాద్‌టౌన్, సెప్టెంబర్ 18 : హుస్నాబాద్‌లో జరిగిన ఆర్టీసీ బస్సు ప్రమాదంపై తక్షణం విచారణ జరిపించాలని సీపీఐ రాష్ట్రసమితి సభ్యులు గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు. ఆయన బుధవారం సీపీఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ప్రయాణికులకు సరిపడ బస్సులను నడిపించకపోవడం, డీఎం పర్యవేక్షణ లోపంతోనే ప్రమాదం చోటుచేసుకుందని ఆయన ఆరోపించారు. ఘటనకు సంబంధించి తక్షణమే ఆర్టీసీ విజిలెన్స్ అధికారులతో విచారణ జరిపించి బాధ్యులైనవారిపై చర్యలు తీసుకోవాలని మల్లేశ్ డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లాకౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజుకుమార్, సీపీఐ మండల నాయకులు కాల్వల ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

తనిఖీలు చేస్తున్నాం.. డీఎం

బస్సు ప్రమాదానికి ఓవర్‌లోడ్ కారణం కాదని డీఎం వెంకటేశ్వర్లు విలేకరులకు తెలిపారు. అద్దెబస్సులను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తున్నామని కొందరు చేసే ఆరోపణల్లో నిజంలేదని ఆయన స్పష్టం చేశారు. బస్సు ప్రమాదం జరగగానే స్పందించామని, గాయపడినవారికి ప్రాథమిక చికిత్సచేయించి కరీంనగర్‌కు మా సిబ్బందితో సహా తరలించడం జరిగిందని డీఎం వెంకటేశ్వర్లు తెలిపారు.

బీడీ కార్మికులతో చెలగాటం వద్దు

బీడీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు ఇదారి మల్లేశం

సిద్దిపేట టౌన్,సెప్టెంబర్ 18 : వేలాది మంది మహిళలకు జీవనాధారమైన భాషా బీడీ కంపెనీని మూసివేస్తే దానిపై ఆధారపడి బతుకుతున్న వారి జీవితాలు అగమ్యగోచరంగా మారుతాయని హెచ్ఎంఎస్ బీడీ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు ఇదారి మల్లేశం ఆవేదన వ్యక్తం చేశారు. సిద్దిపేటలో భాషా బీడీ కంపెనీని మూసివేస్తున్నామని యజమాన్యాలు సంకేతాలు ఇచ్చిన నేపథ్యంలో కార్మికుల పక్షాన న్యాయం పోరాటం చేసేందుకు హెచ్ఎంఎస్ ముందుకు వచ్చింది. బీడీ కంపెనీని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వందలాది మంది బీడీ కార్మికులతో భారీ ర్యాలీ నిర్వహించి సిద్దిపేట అసిస్టెంట్ లేబర్ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నాకు చేశారు. అనంతరం అసిస్టెంట్ లేబర్ కమిషనర్ శ్రీనివాసరావుకు కార్మికులతో కలిసి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. సంఘ నేతలు మధు, లక్ష్మణ్, కార్మికుల కనకలక్ష్మి, జయ మ్మ, బాలమణి, లహరి, రేణుక, టేకాదారులు వెంకటేశం, కృష్ణమూర్తి, రాజ్యం, రవి, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరావుకు వినతి పత్రాన్ని అందిస్తున్న సంఘం నేతలు

వెల్ఫేర్ బోర్డును ప్రైవేట్ ఇన్సురెన్స్ కంపెనీలకు ఇవ్వద్దు

సిద్దిపేట కలెక్టరేట్, సెప్టెంబర్18 : తెలంగాణ భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డ్‌లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను టెండర్ ద్వారా ఇన్సురెన్స్ కంపెనీలకు అప్పగించాలనే ప్రతిపాదనను విరమించుకోవాలని, సిద్దిపేట జిల్లా బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు పోతిరెడ్డి రాజు, నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులు

బైక్ అదుపుతప్పి యువకుడు మృతి

కొమురవెల్లి, సెప్టెంబర్ 18 : అతివేగంగా నడిపిన బైక్ అదుపుతప్పి యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని పోసానిపల్లి శివారులో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగదేవ్‌పూర్ మండలంలోని వట్టిపల్లికి చెందిన బోనకొల్లూరు కార్తీక్, మునిగడపకు చెందిన నవీన్, చేర్యాల మండలంలోని గడితోటకు చెందిన రాజు బైక్‌పై కొండపోచమ్మ నుంచి కొమురవెల్లి వైపు వెళ్తున్న క్రమంలో పోసానిపల్లి శివారులో మూలమలుపు వద్ద బైక్ అదుపుతప్పి రోడ్డు కిందకు దూసుకువెళ్లడంతో బైక్ వెనకాల కూర్చున్న కార్తీక్(18) అక్కడిక్కడే మృతి చెందాడు. బైక్ నడుపుతున్న రాజుకు గాయాలయ్యాయి. స్థానికులు అందించిన సమాచారంలో సంఘటనా స్థలానికి కొమురవెల్లి ఎస్సై రాజుగౌడ్, సిబ్బందితో కలిసి మృతదేహాన్ని పరిశీలించడంతో పాటు మృతుడి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. ఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

సంతోషిమాత ఆలయ హుండీ లెక్కింపు

సిద్దిపేట టౌన్, సెప్టెంబర్ 18 : సిద్దిపేట సంతోషిమాత ఆలయ హుండీని బుధవారం అధికారుల పర్యవేక్షణలో లెక్కించారు. అమ్మవారికి భక్తులు 182 రోజులో కానుకల రూపంలో రూ. 3,09850 సమర్పించారని ఆల య కార్యనిర్వహణాధికారి విశ్వనాథ్ శర్మ తెలిపారు. కార్యక్రమంలో రవికుమార్ ఆలయ సిబ్బంది శంకర్ పాల్గొన్నారు.

లోక కల్యాణార్థం చండీ యాగం

సిద్దిపేట ఉమాపార్ధివ కోటిలింగేశ్వ దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా లోక కల్యాణార్థం బుధవారం నవగ్రహ రుద్ర చండీ యాగం వేద పండితులు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి, భక్తులు పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

కొండపాక(కుకునూరుపల్లి), సెప్టెంబర్ 18 : కుకునూరుపల్లి మండల కేంద్రం నుంచి బొబ్బాయిపల్లి వెళ్లే రోడ్డు మార్గం ఇటీవల కురిసిన వర్షాలతో గుంతలమయంగా మారింది. బుధవారం బొబ్బాయిపల్లికి చెందిన కన్నమైన సంపత్ సొంతఖర్చులతో గుంతలలో మొరం పోపించి రోడ్డును చదును చేశారు. మాజీ ఎంపీటీసీ తూము మహేందర్, రవీందర్, చింతల రాజు, తదితరులు ఉన్నారు.

విశ్వకర్మ ఆలయంలో గాయత్రి యజ్ఞం

సిద్దిపేట టౌన్, సెప్టెంబర్ 18 : సిద్దిపేట విశ్వకర్మ ఆలయంలో విశ్వబ్రహ్మణ,విశ్వకర్మ ఐక్య సంఘం జిల్లా అధ్యక్షుడు సాయన్నగారి శ్రీనివాస్ చారి ఆధ్వర్యంలో బుధవారం విశ్వకర్మ గాయత్రి మహా యజ్ఞం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాదాన్ని అందించారు.అర్చకులు శంకచార్యులు, ప్రేమానందం, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గౌరవెల్లిలో ప్రభుత్వ భూమి కబ్జాపై ఆర్డీవోకు ఫిర్యాదు

అక్కన్నపేట, సెప్టెంబర్ 18 : మండలంలోని గౌరవెల్లి గ్రామశివారులోని సర్వే నంబర్ 139లో సుమారు 40 ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు కబ్జా చేశారని గ్రామస్తులు బుధవారం హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామశివారులోని సర్వే 139లో సుమారు 40 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, కొందరు ఆ భూములను కబ్జా చేసుకొని చదును చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు సర్వేయర్‌తో ఆ భూమిని కొలతలు వేసి హద్దులు ఏర్పాటు చేయాలన్నారు. కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలన్నారు. లేని పక్షంలో గ్రామస్తులందరం కలిసి పెద్ద ఎత్తున్న ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. గ్రామస్తులు గాంభీరపు మధుసూదన్, గొల్లపల్లి వీరచారి, బైరగొని శ్రీనివాస్, కర్ణకంటి నరేశ్, మజ్జిగ మొగిలి, దండుగుల ఎల్లయ్య, కనుకయ్య, వెంకటయ్య, సంపత్, రాజయ్య, వెంకట స్వామి, కొంరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవోకు ఫిర్యాదు చేస్తున్న గ్రామస్తులు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

ఓటరు జాబితా తయారీకి సహకరించాలి

జిల్లా కలెక్టర్ మనుచౌదరి

సిద్దిపేట కలెక్టరేట్, సెప్టెంబర్18 : గ్రామ పంచాయతీ ఓటరు జాబితా తయారీకి రాజకీయ పార్టీలు సహకరించాలని కలెక్టర్ మనుచౌదరి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల ఓటరు జాబితా తయారీపై చర్చించి సలహాలు, సూచనలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 13న జిల్లాలోని 491 గ్రామపంచాయతీల డ్రాఫ్ట్ ఓటరు జాబితా ప్రచురించనున్నాం. చివరి ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా సమర్థవంతంగా తయారు చేసేందుకు డ్రాఫ్ట్ జాబితాను రాజకీయ పార్టీలు పరిశీలించి ఈ నెల 21 వరకు సలహాలు, సూచనలు గ్రామపంచాయతీ సెక్రటరీలకు గానీ, ఎంపీడీవో కార్యాలయంలో గానీ అందజేయాలని కోరారు. సలహాలు, సూచనలు పరిశీలించి ఈ నెల 28న చివరి ఓటరు జాబితాను ప్రచురిస్తామన్నారు. సిద్దిపేట రూరల్ మండలం నుంచి నారాయణరావుపేట మండలంలోకి మారిన 15 గ్రామపంచాయతీలు, 8 పునరావాస కాలనీల గ్రామపంచాయతీలకు ప్రభుత్వం నుంచి సవరణ రాగానే వాటికి కూడా డ్రాఫ్ట్ ఓటరు లిస్ట్ జారీ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమా అగర్వాల్, జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, జడ్పీ సీఈవో రమేశ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

‘స్వచ్ఛత హీసేవ’పై విద్యార్థులకు అవగాహన

కంపోస్ట్ తయారు గురించి విద్యార్థులకు వివరిస్తున్న చైర్పర్సన్ ఆకుల రజితావెంకన్న

హుస్నాబాద్‌టౌన్, సెప్టెంబర్ 18: స్వచ్ఛత హీసేవలో భాగంగా విద్యార్థులకు స్థానిక డీఆర్‌సీసీలో అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. పట్టణంలోని సీవీరామన్, మాంటిస్సోరీ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు స్థానిక డీఆర్‌సీసీ, కంపోస్ట్ కేంద్రంలో తయారు చేస్తున్న తడి, పొడిచెత్తపై మున్సిపల్ చైర్పర్సన్ ఆకుల రజితావెంకన్న ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ప్రతి రోజు మున్సిపల్ వాహనాలు తడి, పొడిచెత్తను ఇంటినుంచి వాహనాలద్వారా తీసుకు వచ్చి రీసైక్లింగ్, రివ్యూ చేసుకునే విధానాన్ని ఆమె విద్యార్థులకు వివరించారు. తడిచెత్తతో ఎరువును ఎలా తయారుచేయడాన్ని వారికి చైర్పర్సన్ చూపించారు. పర్యావరణాన్ని పరిరక్షించుకునేందుకు ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ నివారణకు నడుంభిగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని చైర్పర్సన్ రజితవెంకన్న చెప్పారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీ లు, స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కమిషనర్ టి. మల్లికార్జున్ గౌడ్, వైస్‌చైర్పర్సన్ అనిత, కౌన్సిలర్ కొంకట నళినిదేవి, శానిటరీ ఇన్స్పెక్టర్ బాల ఎల్లం, వనమహోత్సవ సూపర్‌వైజర్ శంకర్, ఎన్వీరాన్‌మెంట్ ఇంజినీర్ రవికుమార్ పాల్గొన్నారు.

పట్టణ పరిశుభ్రత మనందరి బాధ్యత

సిద్దిపేట కమాన్, సెప్టెంబర్ 18 : పట్టణ పరిశుభ్రతకు పాటుపడాలని, ఇది మనందరి బాధ్యత అని శానిటరీ ఇన్స్పెక్టర్ వనిత అన్నారు. ‘స్వచ్ఛత హీ సేవ’లో భాగంగా బుధవారం సిద్దిపేటలోని ఇందిరమ్మ కాలనీ 16 వార్డులో ట్రాన్స్‌జెండర్స్‌తో పాటు వార్డు ప్రజలతో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. వార్డులో పలు సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ట్రాన్స్‌జెండర్ అధ్యక్షురాలు సునీత, సభ్యులు పాల్గొని స్వ చ్ఛత హీసేవలో భాగంగా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతామని తెలిపారు.

స్వచ్ఛగ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

మద్దూరు(ధూళిమిట్ట), సెప్టెంబర్18 : మద్దూరు మండలంలోని రేబర్తి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ అన్నారు. బుధవారం గ్రామంలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని వీధులను శుభ్రం చేయడంతో పాటు పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంపై అవగాహన కల్పించారు. హెచ్ఎం వరదరాజు, ఫీల్డ్ అసిస్టెంట్ ఐల య్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

నారాయణరావుపేట, సెప్టెంబర్ 18 : మండల పరిధిలోని గోపూలాపూర్ గ్రామంలో నీరిగొండ వెంకటయ్య(48) రైతు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కొడుకు వంశీ తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం ఉదయం రోజు మాదిరిగానే వ్యవసాయ పనులకు వెళ్లి తిరిగి ఎంతకూ రాకపోవడంతో అనుమానం వచ్చి వ్యవసాయ పొలం వద్ద చూసేసరికి మొక్కజొన్న చేను చుట్టూ వేసిన ఇనుప కంచె వైర్లు ఎడమ చేతికి తగలడం తో మృతిచెందాడని తెలిపారు. చిన్నకోడూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చేర్యాలలో..

చేర్యాల, సెప్టెంబర్ 18 : విద్యార్థులు డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎస్సై నరేశ్ కోరారు. మండలంలోని ముస్త్యాల మోడల్ స్కూల్లో బుధవారం యాంటీ డ్రగ్స్ కమిటీతో కలిసి విద్యార్థులకు ఎస్సై డ్రగ్స్, మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఏఎస్సై నవీన్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, యాంటీ డ్రగ్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

అక్కన్నపేట : అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్సై విజయభాస్కర్

మిరుదొడ్డి, సెప్టెంబర్ 18 : సైబర్ నేరాలపై ప్రజలు, విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని దుబ్బాక సీఐ పాలెపు శ్రీనివాస్ అన్నారు. బుధవారం మిరుదొడ్డి టౌన్‌లోని మోడల్ పాఠశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐపీ. శ్రీనివాస్ మాట్లాడుతూ బాలికలు, మహిళ రక్షణపై రాష్ట్ర ప్రభుత్వం నూతన చట్టాలను తీసుకవచ్చిందన్నారు. ప్రతి విద్యార్థి పోక్సో చట్టంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అర్చన ప్రిదర్శిని, ఎస్సై, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

రాయపోల్, సెప్టెంబర్ 18 : నేటి యవత చెడు వ్యసరాలకు అలవాటు పడకూడదని రాయపోల్ ఎస్సై విక్కుర్తి రఘుపతి అన్నారు. మండలంలోని అనాజీపూర్‌లో ఉన్నత పాఠశాల విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో ఎస్సై రఘుపతి ప్రమాణం చేయించారు.

కొండపాకలో..

కొండపాక(కుకునూరుపల్లి), సెప్టెంబర్ 18 : కొండపాక మండలంలోని దుద్దెడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు త్రీటౌన్ సీఐ విద్యాసాగర్ డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు.

హుస్నాబాద్‌లో..

హుస్నాబాద్‌టౌన్, సెప్టెంబర్ 18 : మత్తు పదార్థాలకు విద్యార్థులు బానిసలుకావద్దని హుస్నాబాద్ ఎస్సై తోట మహేశ్ సూచించారు. స్థానిక సీవీరామన్ స్కూల్‌లో యాంటీడ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

అక్కన్నపేటలో..

అక్కన్నపేట, సెప్టెంబర్ 18: యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దునని ఎస్సై విజయ భాస్కర్ సూచించారు. మండలంలోని అంతకపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో యాంటీ డ్రగ్స్ అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

కోహడలో..

కోహడ, సెప్టెంబర్ 18 : విద్యార్థులు మద్యం, మత్తు పదార్థాలకు బానిసలుకావద్దని కోహెడ ఎస్సై అభిలాష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు.

పోషకాహారంపై అవగాహన

కొమురవెల్లి, సెప్టెంబర్ 18 : మండలంలోని మర్రిముచ్చాల రైతువేదికలో బుధవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీడీపీవో రమాదేవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బాలికలు తీసుకోవాల్సిన పోషకాహారం గురించి వివరించారు. పోషణ అభియాన్ బ్లాక్ కో-ఆర్డినేటర్ కనకరాజు, మండల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పావణి, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

కార్యదర్శినని నమ్మించి..

నగదుతో ఉడాయించాడు

బెజ్జంకి, సెప్టెంబర్ 18: మండలంలోని గుండారం గ్రామానికి చెందిన లక్ష్మీపతి అనే వ్యక్తి తెలంగాణ గ్రామీణ బ్యాంకు వద్ద నగదు డ్రా చేయడానికి రాగా, నేను మీ ఊరి కార్యదర్శినని నమ్మించి ఓ గుర్తు తెలియని వ్యక్తి ఆతడి వద్ద రూ.10 వేలతో ఉడాయించాడు. వివరాల ప్రకారం.. లక్ష్మీపతి డబ్బులు డ్రా చేసేందుకు బ్యాంకు రాగా, నీకు పింఛన్ వస్తుందా అని గుర్తు తెలియని వ్యక్తి అడిగి, మాటల్లోకి దింపి నీకు పింఛన్ ఇప్పిస్తానని నమ్మించాడు. లక్ష్మీపతి డబ్బులు ఇచ్చి వివరాలు అడిగేందుకు ప్రయత్నించగా, గుర్తు తెలియని వ్యక్తి అక్కడి నుంచి పారిపోయాడు. డబ్బులతో ఉడాయించిన వ్యక్తి కార్యదర్శి కాదని, మోసపోయానని పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణారెడ్డి తెలిపారు.

మెరుగైన వైద్య సేవలందించాలి

దుబ్బాక, సెప్టెంబర్18 : ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సిద్దిపేట జిల్లా వైద్యాధికారి పుట్ల శ్రీనివాస్ సూచించారు. బుధవారం రామక్కపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని సూచించారు.

రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం..

తొగుట సెప్టెంబర్ 18 : అనారోగ్యంతో మృతిచెందిన మండలంలోని లింగాపూర్ చెందిన మహ్మద్ పీర్ అహ్మద్ కుటుంబానికి అండగా ఉంటామని బంజేరుపల్లి మాజీ సర్పంచ్ రాచకొండ మంజుల సత్యనారాయణ